# వెలి

ఎమ్. ఉమామహేశ్వరరావు



సాయంత్రం. చీకట్లు కమ్ముకుంటున్నాయి...

నెమ్మదిగా చుట్టూ ఉన్న చిన్న చిన్న పర్వతాల మధ్య నుంచి గలగలా పారుతోంది వాగు. ఆ ఒడ్డున దట్టంగా పెరిగిన అడవి మొక్కల మధ్య నుంచి తెల్లగా కనిపిస్తున్నాయి పూరిళ్ళు. అక్కడేదో కొండ నాగుల గూడెం ఉన్నట్లుగా గోచరిస్తోంది. ఉండుండి మోగుతున్న డప్పుల శబ్దం కొండ లోయల్లో ప్రతిధ్వనిస్తోంది.

అంతా కలిసి వందమంది వరకూ ఉంటారు వాళ్ళు. వాళ్ళ ముఖాల్లోని ఆనందం, కళ్ళల్లోని మెరుపులు, మైమరిచి గెంతుతున్న వారి ఉత్సాహం ప్రతి సంవత్సరం ఒకేసారి వస్తుంది. ఆ రోజు వాళ్ళకు పండగ.

డప్పులు లయబద్ధంగా మోగుతున్నాయి. వాయిస్తున్న వారి శరీరాలు చెమటతో తడిసి ముద్దయిపోయాయి. వాళ్ళలోని లంపట, కాస్సేపట్లో త్రాగబోయే ఎద్దుకొమ్ముల్లో పోసి ఉంచిన "ఇప్ప సారాయి చుక్క" కోసం ఎదురుచూస్తోంది. పెద్ద ఆముదపు సెమ్మెలు ధరించి పక్కగా నడుస్తున్నారు ఆడాళ్ళు. వాళ్ళ నల్లని శరీరాల మీద ముదురు రంగు చీరలు తప్ప వేరే అచ్ఛాదనలు లేవు. వాళ్ళకు కొంచెం వెనగ్గా మండుతున్న కాగడాలు చేతుల్లో ఎత్తి పట్టుకుని పెద్దపులుల్లాగ నడుస్తున్నారు మగాళ్ళు.

జనం వాగు ఒడ్డు వెంబడి తిన్నగా కొండలోయల్లోకి కదులుతున్నారు. దూరంగా ఒక గుట్ట మీద కనిపించీ కనిపించనట్లుంది చిన్న గుడి. ఆ గుడే వారి ప్రాణం.

కాగడాల కాంతి మెట్ల వద్దకు చేరగానే కేకలు వేస్తూ, అరుస్తూ ఒక్కొక్క మెట్టే ఎక్కసాగారు జనం.

దీపాలు పూర్తిగా గుడి ఆవరణను సమీపించాయి. ఆ పరిసరాలన్నీ వెలుగుతో నిండిపోయాయి.

ముందుకు వచ్చిన జనాన్ని ఉద్దేశించి గంభీరంగా అన్నాడు ముందు నించున్న యానాదయ్య.

"అంత ఈడనే ఉండండి. ఒరగా గుళ్ళోకి అడుగెయ్యొద్దు. ఒరే, ఎరుకలయ్యా! ఈడనే ఉండి కాస్త సూస్తా ఉండు— ఏటేది? కాస్త సుబ్రం సేత్తే గదా? ఒల్లే, అల్ల ఆడంగుల్ని రమ్మను."

ఇద్దరు ఆడాళ్ళు ముందుకు వచ్చారు.

"ఇదిగ సూడన్రా! అమ్మోరి గుడి ముంగల ముగ్గులుండాలా! ముగసలుండాల ఎయ్యండెయ్యండి బేగి!"

చిందర వందరగా ఉన్న ఆవరణ చూసి కోపించాడు యానాదయ్య. దీపాలు ముందుకు వచ్చాయి వెలుగు చూపిస్తూ.

యానాదయ్య ఆ కొండ జీవులకు ఏకైక నాయకుడు.

అతను చెప్పిందే వేద వాక్కు'—అతని బలానికి తిరుగు లేదు.

ఎరుకలయ్య యానాదయ్య సొంత తమ్ముడు.

వెలుగుతున్న కాగడా నొకదాన్ని చేత్తో పట్టుకుని గుడి ఆవరణ దాటి లోపలకు అడుగుపెట్టాడు యానాదయ్య.

"అమ్మోరమ్మా! తల్లే... దేవతా!"

...పిల్చుకుంటూ లోపలకు చొరబడ్డాడు.

ఆవరణంతా నిశ్శబ్దంగా ఉంది. బయట జనం కిక్కురు మనలేదు. ఎక్కడి వాళ్ళక్కడే చలికిల పడ్డారు. డప్పుల వాళ్ళకు విశ్రమంటుకు రాసాగింది. నెమ్మదిగా మగతలో జారుకోబోయి తుళ్ళిపడ్డారు.

దూరంగా కొండల మధ్య అడవిలో ఎక్కడో చిరుతపులి గాండ్రింపు వినిపించింది.

పకాల్న నవ్వేడు ఎరుకలయ్య.

"ఎదవ నాయాల్లారా! ఉత్త సిట్లగండుకే బెదిరిపోతరు? రానియ్యండెహెదాన్ని. ఒక చూపు చూద్దాం."

జబ్బలు చరుచుకుంటూ అరిచాడు.

"అదిగ అమ్మోరు."

బిగ్గరగా అరిచిందో స్త్రీ.

అంతే!...

అంతా గభాల్న లేచి పోయారు.

ముదురు పసుపు కోక కట్టుకుని, ముఖాన పసుపు నుదుట పెద్ద కుంకుమ బొట్టుతో, కాళ్ళకు ముద్ద మువ్వలు ధరించి అడుగులో అడుగు వేసుకుంటూ యానాదయ్య వెనకాలే వస్తున్న అమ్మవారు' కనిపించింది.

మదించిన ఏనుగులా ముందు నడుస్తున్నాడు యానాదయ్య. అతని చేతిలో వెలుగుతున్న కాగడా త్రోవ చూపుతోంది.

జనంలో అలజడి.

కాగడాలు పైకి లేచాయి.

"అమ్మా! తల్లే.... దండాలు మాయమ్మా... దండాలు మాతల్లే...."

ఒక్కసారిగా చిల్లులు పడేలాగా బాదారు డప్పులు. పిల్లా, పీచూ వేసిన కేకలతో కొండచరియలు ప్రతిధ్వనించాయి.

బెదిరిపోయిన చిరుతపులి గావు కేకలు వేస్తూ కొండలో పడి పారిపోతున్న శబ్దం.

అమ్మవారు కదిలింది వూళ్ళోకి—వెనగ్గా జనం కదిలారు

అది ఒక ఆచారం. వారి ఆటవిక మర్యాదకు మణిహారం వంటిది. చెమటోడ్చి కట్టుకున్న తమ గుడిలో దేవతా ప్రతిమగాక కేవలం ప్రాణంతో ఉన్న దేవతనే ఉంచుకుని కొలుచుకోవాలని వారి

కోరిక. అందుచేతనే ఆ ప్రజల్లోని పండిత వృద్ధులు అమ్మవారి కోసం ప్రత్యేకంగా ఒక బాలికను ఎంచి దేవతా లాంఛనాలతో గుళ్ళో ఉంచుతారు. ప్రతి ఏటా పండుగలు చేసి కొలుచుకుంటారు ఆ దేవతకు యుక్తవయస్సు రాగానే జనంలోకి తెచ్చి మనువు చేసుకుంటుందో లేక, దేవతలానే శేష జీవితం గడుపుతుందో అడిగి తెలుసుకుని ఆ ప్రకారం చేస్తారు, ఒక వేళ మనువు చేసుకుంటే, మరో బాలికను ఎంపిక చేసి యథా విధి లాంఛనాలతో గుళ్ళో ప్రవేశపెడతారు. ఏ లోటూ రానివ్వకుండా పూరి పెద్ద కాపాడుతూ ఉంటాడు.

చుట్టూ చీకటి ఆవరించి ఉంది. వెలుగుతున్న కాగడాల నుంచి వస్తున్న ఎర్రటి కాంతులు నల్దిశలా వ్యాపించాయి. కాస్త ఎత్తుగా వేసిన అడవిగడ్డి



హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన.
లింటాస్-SU. 221.203 TL

మీద అమ్మవారిని కూచోపెట్టారు— చుట్టూ కూచున్నారు జనం.

యానాదయ్య లేచి నించున్నాడు.

“ఇయ్యాల మనందరికీ మంచిరోజు. ఎన్నో సమచ్చరాల నుంచి మన పెద్దోల్ల సల్లదనంతో, ఆల మాదిరి జాతరలు సేత్తా, మొక్కుబడులిత్తా వత్తన్నాం. ఇది మీ కందరికీ ఎరికే. ఇయ్యాల నుంచి మన గుల్లోని దేవతావెమ్మోరికి పెద్ద వయసు వచ్చింది మరి. మనువు సేస్కుంటదో లేదో అడిగి సూడాల మనం. ఇందుకు పెద్దోడు మన పులీరన్న గెంతేనా సరిపోతాడు. అణ్ణె వచ్చి అడగమని సెప్పుతున్నాం.”

ఆగి జనం వేపు చూశాడు యానాదయ్య అంతా మగతగా చూస్తున్నారు.

కూర్చున్న జనంలో నుంచి లేచాడు పులి వీరన్న. వయస్సులో ఉండేటప్పుడు రెండు చేతుల్తోటే పోరాడి పులిని చంపేశాడని అతని కా పేరు వచ్చింది.

“తల్లే... ఏటంతవు? నీ మనసుకు నచ్చినోణ్ణి, గూడె పోల్లు మెచ్చినోణ్ణి సక్కగ మనువాడతనంటవా? ఇంగే అమ్మోరు నాగ ఉంటవా?”

దేవత నుద్దేశించాడు పులి వీరన్న.

దేవత మాట్లాడలేదు. జనంలో ఆందోళన హెచ్చింది.

రెండు క్షణాలు దొర్లిపోయాయి.

“ఏటి తల్లీ? ఉలకవు? పలకవు?”

రెట్టించాడు యానాదయ్య.

ఆ జనానికి కాస్త దూరంలో దీపం వెల్తురు పడని చోట చీకటిలో నించున్నాడు కోటినాగన్న. పాతిక సంవత్సరాల ప్రాయం. కండలు దేరిన శరీరం. నిగారింపుగా పెరిగిన మూతి మీసం. కోటి నాగన్న కళ్ళు దేవత మీదనే ఉన్నాయి.

దేవత తల పైకి లేపింది. ఆమె కళ్ళు ఎవరి కోసమో చూస్తున్నాయి. అలా... అలా... అక్కడే కోటి నాగన్న మీదనే వాలిపోయాయి ఆమె చూపులు.

కొంతసేపు నిశ్శబ్దం తాండవించింది.

విషయాన్ని గ్రహించాడు పులి వీరన్న. దీర్ఘంగా నిట్టూర్చి అన్నాడు:

“అమ్మవోరి మనసు తెల్సినాదిరా, యానాదీ! మనువాడి మనుసుల్లో కలిసి పోడానికి సూత్త ఉంది మాయమ్మ.”

“ఆఁ!”

జనంలో ఆనందోత్సాహాలు ముప్పిరిలాడాయి. అమ్మవారికి మనువయితే మరోసారి కడుపు నిండా తిని, తాగి సంబరాలు చేసుకోవచ్చనే ఆశతో ఉబలబలాడిపోయారు.

దేవత వంచిన తల ఎత్తలేదు.

యానాదయ్య ముందుకు వచ్చాడు.

“దేవతావెమ్మోరి మనువు రేపొద్దే పున్నమేల సూడ్దాం. ముందు రేపటేల నుంచి అమ్మోరి కోసం మంచి ‘బుర్ర’ నోదాన్ని సూడాలగదా!”

తమ్ముడు ఎరుకలయ్యకు ఆజ్ఞ జారీ చేసి, దేవతను తీసుకుని తన నివాసానికి తరలాడు.

జనం కూడా సందెంటికి వాళ్ళు కదిలారు.

• • •

“మనం దేవతలాగ కొలిచిన అమ్మోరిని మనువాడ్డం మహా పాపంరా, నాగన్నా! నీ ఉద్దేశం తప్పు సుమీ!”

పులివీరన్న అరిచాడు కొడుకు వేపు చూస్తూ.

“ఏం? ఎందుకు మనువు సేస్కోరాదో? చిన్న ఓల నుంచీ అమ్మోరు గాదూ, ఏదీ గాదు గందా మరి? నాకేసి ఓ పాలి సూపినాది. మా మనసులు కలిసినాయి...”

“నిజమే, అది నాకూ ఎరికే. ఏం సూపినా, ఏం సేసినా మన అమ్మోరిని నువ్వు మనువాడతనడం మనూరికే సేటు. నా బోద ఇను ముందు. మరో గూడె పోల్లు సేస్కుంటే బాద లేదు. మనం మాత్రం సేస్కోకూడదు. ఆ తల్లి మన ఆడకూతురు. మనింట ఆడకూతుర్ని మనం మనువాడతమా జెప్పు... బాగా ఆలోచించు.”

ఆగాడు వీరన్న— కొడుకు కేసి చూశాడు.

కోటి నాగన్న నోరు మెదపలేదు. మౌనంగా ఏదో ఆలోచిస్తూండి పోయాడు.

మూడ్రోజులు గడిచాయి.

నాలుగోనాడు....

“మన పులీరన్న బిడ్డడు దేవతను మనువాడతడట. ఊళ్లేదు.”

“అమ్మోరంటే మన ఆడపిల్ల— ఆడికి ఒప్పెల్లరి వాయు.”

“సెల్లల్ని మనువాడితే పోరడి కళ్ళు పోతాయి.”

ఇలా ఒక రకంగా మాట్లాడుకో సాగారు. కోటి నాగన్న గుండెలు భగభగ మండి పోసాగాయి.

దేవత మనసు మనసులు లేదు.

అటు ఆచారాన్ని కాదనలేక, ఇటు కొడుక్కి సెప్పలేక తల్లడిల్లి పోసాగాడు పులి వీరన్న.

“నువ్వు మనసు మార్చుకోవాల్రా, బిడ్డా! నాబంనేదు. పూరోల్ల మాట వినకుంతే ఈ బూదేవత మీద నిన్నుంచరు.”

చెప్పి చూశాడు కొడుక్కి.

“వూహూ! ఇందల పూరంతా ఏకమైనా సరే, నా మనసు మార్చుకోను.” తల అడ్డంగా తిప్పేశాడు కోటినాగన్న.

రాత్రి రెండో ఝాము వెళ్ళిపోతోంది. అంతా నిశ్శబ్దం— చీకటీ, నిశ్శబ్దం రాజ్యమేలుతున్నాయి. మేము మరిచి నిద్రపోబోతున్నా రంతాను.

కొండల్లోంచి విసురుగా వూళ్ళో పడింది చిరుత పులి. ఆ అరుపుకు ఉలిక్కి పడ్డారు జనం. వళ్ళు మీద నిద్రపోబోతున్న ఎరుకలయ్య త్రుళ్ళిపడ్డాడు. దీపం వెలుగులో దేవత వేపు చూశాడు.

నిద్రాభంగం లేకుండా గాఢంగా నిద్రిస్తూంది. చప్పుడు చెయ్యకుండా మూలనున్న పదునైన “ఈటె” ను అందుకుని పరుగెత్తాడు.

“రంకేసిన పిట్టగండు వూళ్ళో పడింద్రోయ్! లెదరకండి—బయం నేదు.”

అరుస్తూ పరుగెత్తాడు ఎరుకలయ్య.

అంతే!... రెప్పపాటులో నిద్రిస్తున్న దేవత తల వేపున పొంచి ఉన్న కోటి నాగన్న రెండు చేతులూ విసురుగా పని చేశాయి.

మరో నిముషంలో ‘దేవత’ కోటి నాగన్న రెండు చేతుల్లోనూ ఉంది.

* * *

తెల్లగా పువ్వుపూవులా పైన ఆకాశంలో వెన్నెల కాస్తూంది. ఆ కాంతులు కొండల అంచుల్లో పడి మెరుస్తున్నాయి. కొండల నొరుసుకుని పారుతున్న వాగు కలకలలాడుతూ చిరునవ్వులు చిందిస్తూ సాగి పోతున్న ‘జలకన్య’ లాగ ఉంది.

ఆ ఒడ్డు నున్న అడవి పొదరింటి పాన్పులో ఈ ప్రపంచాన్నే మరిచిపోయి ఉన్నారు దేవత, కోటినాగన్నలు.

అతని భుజం మీద వాలి, అతని కళ్ళల్లోకి చూస్తూంది ఆమె.

“దేవతా!” పిలిచాడు నాగన్న.

తుమ్మెద రెక్కల్లాంటి కనురెప్పల్ని టపటప లాడిస్తూ అతనివేపు చూసింది.

“మనల్ని రేపు మన పెద్దోలు ఎత్తారు. అంత లోగ దూరంగా, ఈ ఎదవ పెపంచానికి సాల దూరంగా, ఎవ్వలూ రాని సోటుకి, ఎవ్వలూ తిరగని సోటుకి ఎల్లిపోదాం. నా గుండె కాయలో గూడు కట్టుకుందువు గాని. నా జోడు కళ్ళల్లో నిలిచిపోదువు గాని, నా దేవతా!”

ఆమెను మత్తుగా హృదయానికి హత్తుకుంటూ పరవశించి పోయాడు నాగన్న. ఎక్కడో కొండ సాయల్లో వూసుపోని కోయిల ‘కుహూ’ మంటూ కూసింది. దేవత సిగ్గు మొగ్గై పూసిం దా కూతకు.

• • •

తెల్లవార తెల్లవారింది.

గూడెంలోని చిన్నా పెద్దా యానాదయ్య ‘బస ముందు గుమిగూడేరు. ఎరుకలయ్య రోషంగా కళ్ళ వెంబడి నిప్పులు చెరుగుతూ నించున్నాడు.

అందరి ముందూ నించుని ఉన్నాడు పులి వీరన్న. అతని కళ్ళల్లో నిబ్బరం, గుండెలో స్థైర్యం కన్పిస్తున్నాయి. జరగబోయే దానికి సిద్ధంగా నించున్నాడు.

యానాదయ్య గొంతు గంభీరంగా గర్జించింది.

“మన గూడెపోల్లు ఇన్నేల్లూ సేయని పాపం పని మన పులివీరన్న బిడ్డడు నాగన్న సేసినాడు. మన దేవతావెమ్మోరిని బలవంతంగా మాయజేసి ఎత్తుకెల్లిపోండు. దేవతావెమ్మోరికి పెద్ద అపచారం సేసినాడు. మనందరికీ ఇప్పు ఏసినా శి పోరదు. మన అమ్మోరికి ఎంత కట్టమొస్చునాదో సూడండి—ఆయమ్మ ఎంత గింజుకుంతదో ఎవలి కెరుక?

ఆ! ఈయేల కాడ నుంచి పులీవీరన్నగోణ్ణి, ఆడి సమసారాన్ని మన గూడెం నుంచి ‘ఎలి’ ఏత్తన్నాం. మనందరి మద్ది మండి ఉప్పుడే ఎలిపొమ్మని సెపుతున్నాం.”

పులి వీరన్న గుండెల్లోంచి గాఢంగా ఒక నిట్టూర్పు వచ్చింది. చుట్టూ తల తిప్పి చూశాడు. యానాదయ్య మాటని, అతని తీర్పుని కాదనే దమ్ము ఉన్న వా డేడీ?

భారంగా అడుగులు వేసుకుంటూ నెమ్మదిగా అక్కణ్ణుంచి కదిలిపోయాడు. *